నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శనివారం 2 డిసెంబర్ 2023 | SATURDAY, DECEMBER 2, 2023 | HYDERABAD | పేజీలు PAGES : 8




**ఆరోగ్యంగా ఉందాం!** ప్రపంచ ఎయిడ్స్ డేని పురస్కరించుకొని ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖాన ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు



శుక్రవారం కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్, మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ కుమార్

# పోలింగ్ ముగిసింది.. లెక్కింపు మిగిలింది!

## నిఘా నీడలో.. ఈవీఎంలు, వీవీప్యాట్స్

## స్ట్రాంగ్‌రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్

సిటీబ్యూరో, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ) : పోలింగ్ ముగిసింది.. ఇక ఓట్ల లెక్కింపు మిగిలింది. గురువారం రాత్రి పోలింగ్ కేంద్రాల నుంచి ఆయా కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలలో ఈవీఎం మెషీన్లను అధికారులు భద్రపరిచారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని ఏడు జిల్లాలు, 29అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన 20 స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. ఈవీఎంలు, వీవీప్యాట్స్‌ను సీసీ కెమెరాల నిఘాలో ఉంచారు. ఆదివారం ఓట్ల లెక్కింపు ప్రారంభమయ్యే వరకు ఆ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. కౌంటింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా రాజకీయ నాయకుల సమక్షంలో లెక్కింపు జరుపనున్నారు.

సెంటర్ స్ప్రెడ్‌లో..

8

## నవ్వుతోటి.. ముగ్గేస్తున్నావే..!

బంజారాహిల్స్‌లోని ఓ ఫ్యాషన్, లైఫ్ స్టైల్ వస్త్ర ప్రదర్శనను ఉయ్యాలా.. జంపాలా ఫేమ్.. అవికా గోర్ శుక్రవారం ప్రారంభించి సందడి చేసింది. పలు వస్త్రాలతో ఫొటోలకు ఫోజులిచ్చింది.



# ఈ నగరానికేమైంది?

## భాగ్యనగరి.. ఓటింగ్‌లో చివరి

సిటీబ్యూరో, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ) : గ్రేటర్ హైదరాబాద్‌లో కోటి మందికిపైగా నివసిస్తున్నారు. అన్ని విషయాల్లో బాధ్యతాయుతంగా ఉండే మహానగర ఓటర్లు ప్రతిసారి ఎన్నికల్లో మాత్రం చివరి స్థానంలో నిలుస్తున్నారు. ఏ ఎన్నికలైనా 50శాతం మించడం లేదు. 2018ఎన్నికల్లో హైదరాబాద్ జిల్లాలో 48.89శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈ సారి 47.88 శాతం మాత్రమే.. అంటే 1.01 శాతం తక్కువగానే నమోదయ్యింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే అత్యల్పంగా నమోదు కావడం శోచనీయం. జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో పరిశీలిస్తే గోషామహల్‌లో 55.38శాతం నమోదు కాగా, అతి తక్కువగా యాకత్‌పురలో 39.64 శాతం నమోదైంది. ఓటింగ్‌లో పురుషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లాలో పురుషులు 11,29,959 మంది ఓటు హక్కును వినియోగించుకోగా, మహిళలు 10,42,087 మంది సద్వినియోగం చేసుకున్నారు. పోలింగ్ శాతం అనుకున్నంతగా పెరగకపోవడంతో తగ్గిన పోలింగ్ సరళితో ఎవరికి నష్టం.? అనేది రాజకీయ పార్టీల్లో జోరుగా చర్చ జరుగుతున్నది.

**గత ఎన్నికల కంటే 1.01% తగ్గిన ఓటింగ్**

- 2018లో 48.89, 2023లో 47.88% నమోదు
- రాష్ట్రంలోనే చివరిస్థానంలో నిలిచిన హైదరాబాద్
- ఎన్నిక ఏదైనా 50శాతం దాటని ఓటింగ్‌తో విమర్శలు
- రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనూ పెరగని ఓటింగ్ శాతం
- తగ్గిన పోలింగ్‌తో రాజకీయ పార్టీల్లో జోరుగా చర్చ



### జిల్లాల వారీగా నమోదైన పోలింగ్

సెంటర్ స్ప్రెడ్‌లో..

| జిల్లా | పురుషులు | స్త్రీలు | ఇతరులు | మొత్తం ఓటర్లు | శాతం |
|---|---|---|---|---|---|
| హైదరాబాద్ | 11,29,959 | 10,42,087 | 65 | 21,72,111 | 47.88 |
| మేడ్చల్ | 8,12,540 | 7,71,052 | 83 | 15,83,675 | 56.17 |
| రంగారెడ్డి | 7,84,414 | 7,37,080 | 65 | 15,21,559 | 59.96 |